వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ (ఆడియాలజీ), ఎమ్మెస్సీ (స్పీచ్ లాంగ్వేజ్ ప్యాథలజీ) కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, మొదటి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 5లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ. 300 అపరాధ రుసుముతో 12 వరకు చెల్లించవచ్చన్నారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది, పదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 12వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.300 అపరాధ రుసుముతో 17వరకు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ (ఏఐసీటీఈ) కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను రెండు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 6లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 8లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు (బీసీటీసీఏ, బీహెచ్ఎంసీటీ) కోర్సుల పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలతో పాటు బీఫార్మసీ (పీసీఐ) పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏఎస్ఎల్‌పీ (సీబీసీఎస్) మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 9 నుంచి, ఎంబీఏ (సీబీసీఎస్) రెండు, నాలుగో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 12 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

ప్రకాశ్‌నగర్‌లో దెబ్బతిన్న రోడ్లు..రోడ్లపై నిలిచిన మురుగు నీరు

రోడ్లు ఇలా..ప్రయాణం ఎలా?

బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లో పూర్తిగా దెబ్బతిన్న రహదారులు- పెండింగ్ బిల్లులు రాక ముందుకురాని కాంట్రాక్టర్లు

బేగంపేట్, జూలై 31: బేగంపేట్ డివిజన్‌లోని ప్రకాశ్‌నగర్‌లో రోడ్ల దుస్థితి అత్యంత దారుణంగా తయారైంది. నగరంలో బేగంపేట్ అంటేనే సంపన్న ప్రాంతమని పేరుంది. కానీ ఇక్కడ పరిశీలిస్తే మాత్రం రోడ్లపై దుర్గంధం, దెబ్బతిన్న రోడ్లు, రోడ్లపై డ్రైనేజీతో దర్శనమిస్తున్నాయి. ఈ సమస్యలపై అధికారులతో చర్చిస్తే రోడ్ల బాగు చేసేందుకు టెండర్లను ఆహ్వానిస్తుండగా కాంట్రాక్టర్‌లకు పెండింగ్ బిల్లులు ఇవ్వక పోవడంతో రోడ్లు బాగు చేసేందుకు ఒక్క కాంట్రాక్టర్ కూడా ముందుకు రావడం లేదని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న రోడ్లను ఎవరు బాగు చేయిస్తారోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బేగంపేట్ ప్రకాశ్‌నగర్, ఎక్స్‌టెన్షన్ బస్తీ, నర్సింహస్వామి దేవాలయం రోడ్డు, వెల్కిన్ పార్కు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతాల గుండా వాహనదారులు రాకపోకలు సాగించాలంటే భయాందోళనలు చెందుతున్నారు. ఈ విషయమై కార్పొరేటర్‌తో మాట్లాడగా ప్రభుత్వం కాంట్రాక్టర్‌లకు బిల్లులు చెల్లించడం లేదన్నారు. దీంతో ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రావడం లేరన్నారు.

రూ. 200 కోట్లు కేటాయించాలి

బుధభవన్ వై జంక్షన్ వద్ద స్థూపానికి క్షీరాభిషేకం చేస్తున్న గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ తదితరులు

బేగంపేట్, జూలై 31: సికింద్రాబాద్ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు విడుదల చేయాలని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ బుద్ధ భవన్ వై జంక్షన్ వద్ద 2006లో 200 ఏండ్ల వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన స్థూపానికి సమితి ఆధ్వర్యంలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ..అప్పటి సీఎం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అప్పటికే సికింద్రాబాద్ ఏర్పడి 200 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ స్థూపాన్ని ఏర్పాటు చేసిన వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. అప్పుడు రూ.200 కోట్లు నిధులు కేటాయించి సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో నగరానికి 10వేల కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం సికింద్రాబాద్‌కు రూ.200 కోట్లు కేటాయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్, సమితి సభ్యులు బాలరాజ్ యాదవ్, బాపురావ్, జగ్గయ్య, శైలందర్, జగదీశ్వర్‌గౌడ్, కృష్ణముదిరాజ్, రవీందర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ఇంగ్లిష్ విభాగం వార్షిక సదస్సు

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగం వార్షిక సదస్సును బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐదేళ్ల విరామం తరువాత నిర్వహించిన ఈ సమావేశానికి వర్సిటీ పరిధిలోని వివిధ ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాలల నుంచి 200 మందికి పైగా అధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, అతిథులుగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయీదా తలత్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ షెఫర్డ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ మాజీ డీన్ ప్రొఫెసర్ మురళీకృష్ణ, విభాగం హెడ్ ప్రొఫెసర్ విజయ, బీవోఎస్ చైర్మెన్ ప్రొఫెసర్ పరిమళ కులకర్ణి, ప్రొఫెసర్ సవిన్ సౌడ, డాక్టర్ క్రిస్టోఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నూతన సిలబస్ గురించి అధ్యాపకులకు వివరించామన్నారు. ఈ సందర్భంగా 'ఉస్మానియా జర్నల్ ఆఫ్ ఇంగ్లిష్ స్టడీస్', 'ఇంగ్లిష్ ఎక్స్‌ప్రెస్', 'యాస్పెక్ట్స్ ఆఫ్ ఆస్ట్రేలియన్ అండ్ ఇండియన్ లిటరేచర్స్'అనే పుస్తకాలను ఆవిష్కరించారు.

పర్యావరణ పరిరక్షణ కోసం..

గృహలక్ష్మి కాలనీలో ఉన్న పార్కులో మొక్కలను నాటుతున్న ప్రముఖ సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్తా, అధ్యక్షురాలు కుసుమ్, తదితరులు

మారేడ్‌పల్లి, జూలై 31: ఐదో వార్డు గృహలక్ష్మి కాలనీ పార్కులో భవసర్ విజన్ ఇండియా సికింద్రాబాద్ అధ్యక్షురాలు కుసుమ్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సామాజిక కార్యకర్త తెలుకుంట సతీష్ గుప్త హాజరై మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలను నాటాలన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ...ఈ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన కుసుమ్ ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు.

వర్షాకాలంలో మొక్కలు నాటడం వల్లన భవిష్యత్ తరాలకు మేలు కలుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బీవీఐ సికింద్రాబాద్ గవర్నర్ వినోద్, ప్రెసిడెంట్ జ్యోతి, శశికాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుల నివారణపై ..బస్తీలో అవగాహన

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లో బెల్టుషాపుల నివారణకు బస్తీవాసులంతా ఏకమయ్యారు. పార్టీలకతీతంగా బస్తీ కమిటీ ఆధ్వర్యంలో యువకులు, పెద్దలు కలిసి బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారి వద్దకు వెళ్లి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నడపకూడదని కోరారు. తరువాత షాపులు కొనసాగిస్తే తామే పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. బస్తీలో బెల్టుషాపులకు తోడు గంజాయి, డ్రగ్స్ వినియోగంతో మత్తులో గొడవలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తులోనే యువత ఆత్మహత్యకు పాల్పడుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు.

ఎల్లమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దంపతులు బుధవారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన కౌశిక్‌రెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు పలికారు. అనంతరం దేవాలయ చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్ వారికి అమ్మవారి శేషవస్త్రాలను, ప్రసాదాన్ని అందజేశారు. – అమీర్‌పేట్, జూలై 31

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి

జాజుల లింగంగౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెబుతారని బుధవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. కులగణన జరగాలని రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో పోరాడుతుంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను స్కిప్ చేద్దామని చూడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీకి ఉన్న సోయి రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు లేకపోవడం బాధాకరమన్నారు. ఓట్ల కోసం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మాట మార్చడం పార్టీలకు అలవాటైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని కోరారు.

హుండీ ఆదాయం లెక్కింపు

బొల్లారం,జూలై 31: కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్‌బజార్ శ్రీ మహంకాళి ఆలయంలో బుధవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అండాలు, అధ్యక్షుడు మరళి ముదిరాజ్,సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు.ఈ లెక్కింపులో అమ్మవారికి సమర్పించిన కానుకల ద్వారా రూ.2,62,111నగదు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఆదాయాన్ని దేవాదాయ శాఖ అకౌంట్‌లో జమ చేయబడుతుందని ఈఓ సత్య చంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, జూలై 31:అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సికిం ద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం నంబర్ 1లోని గేట్ నంబర్ 5లో గుర్తు తెలియని వ్యక్తి (55-60) సంవత్సరాలు. అయితే రైల్వే స్టేషన్‌లో ఉదయం 11 గంటల సమయంలో ప్లాట్ ఫారంపై పడుకొని అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఒంటి పై బ్రౌన్ కలర్ టీ షెర్టు, బ్లూ కలర్ చొక్కా ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

నూతన క్రిమినల్ చట్టాలతో మీడియా స్వేచ్ఛకు ఆపద

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది షామ్స్ ఖ్వాజాను సన్మానించిన జర్నలిజం అధ్యాపకులు, విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: నూతన క్రిమినల్ చట్టాలతో మీడియా స్వేచ్ఛకు ఆపద తలెత్తిందని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది షామ్స్ ఖ్వాజా అన్నారు. కొత్త క్రిమినల్ చట్టాల్లో కొన్ని సెక్షన్లు వ్యాఖ్యానానికి విస్తృత పరిధి అనుమతిస్తూ పాత్రికేయ స్వేచ్ఛను ప్రమాదంలో పడేశాయని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఖ్వాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని కొన్ని చట్టాలు జర్నలిస్టులు నివేదించిన వాస్తవాలతో పోలిస్తే అధికారిక అవగాహనకు ఎక్కువ విలువనిస్తాయని చెప్పారు. భారత శిక్షాస్మృతి సెక్షన్ 93 ప్రకారం చిత్తశుద్ధి, ప్రజా ప్రయోజనాల కోసం చేసిన కమ్యూనికేషన్ నేరం కాదని గుర్తు చేశారు. మీడియా కథనం అధికారిక వివరణకు భిన్నంగా ఉంటే నూతన చట్టాలు జర్నలిస్టులను శిక్షించగలవని అభిప్రాయపడ్డారు. బ్రిటిష్ కాలంనాటి ఉప్పు చట్టం, జలియన్ వాలాబాగ్ ఊచకోత సంఘటనలను ఉటంకిస్తూ చట్టం సహేతుకమైన చర్యలను చట్టవిరుద్ధం చేయగలదని వివరించారు. బీఎన్ఎస్ ఏడవ అధ్యాయం సెక్షన్ 145లో కూడా రాజ్యానికి వ్యతిరేకంగా యుద్ధం గురించి నిబంధనలు అటువంటి గతిశీలతను కలిగి ఉన్నాయని చెప్పారు. జర్నలిస్టులు తమ వృత్తిపరమైన విధులను అనుమతించే మేరకు చట్టాన్ని గౌరవించాలని, దానికి కట్టుబడి ఉండాలని సూచించారు. న్యాయస్థానాలు కూడా పాత్రికేయ స్వేచ్ఛను సాధారణంగా పౌరులకు వర్తించే దాని కంటే విస్తృత పరిధిని ఆపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ రామస్వామి, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

స్వాతి (ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: వివాహిత అదృశ్యమైన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తార్నాక రోడ్డు నంబర్ 8లో నివాసముండే నవీన్ (27)కు సంవత్సరం క్రితం స్వాతి (21)తో వివాహమైంది.ఏడాడి నుంచి తార్నాకలో ఉంటూ నవీన్ సెక్యూరిటీ గార్డు గా పని చేస్తున్నాడు. శుక్రవారం మ ధ్యాహ్నం నవీన్ విధులకు వెళ్లాడు. ఆ సమయంలో స్వాతి ఇంట్లోనే ఉంది. విధులు ముగించుకుని రాత్రి ఇంటి కొచ్చిన నవీన్‌కు తన భార్య కనిపించలేదు. సన్నిహితులు, బంధువులను వాకబు చేసినప్పటికీ ఫలితం లభించలేదు. దీంతో నవీన్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసుకున్నారు.

బ్రాహ్మణ బస్తీలో సమస్యలు లేకుండా చూస్తా

బ్రాహ్మణ బస్తీలో అధికారులతో కలిసి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ హేమ తదితరులు

సికింద్రాబాద్,జూలై 31: బ్రాహ్మణ బస్తీలో నెలకొన్న సమస్యలను వెంటనే అధికారులతో కలిసి పరిష్కరిస్తామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ హేమ హామీ ఇచ్చారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని బ్రాహ్మణబస్తీలో పర్యటించారు.ఈ సందర్భంగా డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుందని,దీంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆమె అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అలాగే లోప్రెషర్‌తో తాగునీరు సరఫరా అవుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై కార్పొరేటర్ హేమ వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంకతో ఫోన్లో మాట్లాడి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానికులు,నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

PIN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD
O.S.No. 474 Of 2024

Between:
CHINTALAPANI REVATHI @ BHEEMIREDDYREVATHI & Others ...Plaintiffs
AND
1. THE TEHSILDAR MARREDPALLY MANDAL.
2. ALL CONCERNED ...Defendants

PUBLIC NOTICE

To
All Concerned
This is to inform to general public that the Plaintiffs have filled suit for Declaration to declare them as Legal heirs of deceased LATE CHINTHALAPANI JAGADHEER REDDY S/O LATE CHINTHALAPANI JAGAN MOHAN REDDY Who died on. 22nd October 2022, As such general public are hereby informed you that if any body having any objection kindly appear before the above Hon'ble Court on 02-08-2024 at 10.30 A.M either in person or through Advocate, Failing which matter will be decided as per law. Hence this notice.
// BY ORDER OF THE COURT //
M B Santosh Kumar, Advocate
Office: 3-41-1, Ashwini Nagar Colony, West Marred pally, Secunderabad-500 026, **Cell No. 9391358882.**

దుర్వాసనను అరికట్టాలి

గాంధీ దవాఖాన నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సీహెచ్.ఎన్.రాజకుమారిని బుధవారం బీజేపీ యువమోర్చా నాయకుడు మర్రి పురూరవరెడ్డి తదితరులు కలిశారు. పద్మారావునగర్ వైపు ఉన్న మార్చురీ నుండి దుర్వాసనను అరికట్టాలని, రోగి సహాయకులకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని వారు కోరారు. ఆమె సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామన్నారు– బన్సీలాల్‌పేట్

శిథిలావస్థకు చేరిన బ్లాక్‌ల పరిశీలన

బన్సీలాల్‌పేట్, జూలై 31 : న్యూబోయిగూడలోని ఐడీహెచ్ కాలనీలో శిథిలావస్థకు చేరిన పదో నంబర్ బ్లాక్ భవనంలో స్లాబు పెచ్చులు ఊడిపడుతున్నాయని, సమగ్ర విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత అన్నారు. బుధవారం పదో నంబర్ బ్లాక్‌లో నివసించే ప్రజలు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. 20 ఏండ్ల క్రితం నిర్మించిన భవనాలు సరైన నాణ్యత లేక శిథిలావస్థకు చేరాయని, అందులో ఉంటున్న 36 కుటుంబాలు బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నారన్నారు. ఇటీవల కురిసిన వానలకు ఇండ్లలోకి స్లాబు నుండి నీరు పడుతున్నదని వివరించారు. తమకు కూడా డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే తలసాని అక్కడే ఉన్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజును వెంటనే వెళ్ళి అక్కడి పరిస్థితి పరిశీలించాలని సూచించారు. త్వరలో ఇంజినీరింగ్ అధికారుల ద్వారా నివేదిక తయారు చేసి సీఎం రేవంత్‌రెడ్డి కి తీసుకెళ్దామన్నారు. బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, గజ్జెల శ్రీను, శివకుమార్, నరహరి, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

ల్యాప్‌టాప్ అందుకుంటున్న విద్యార్థి అక్షయ

అమీర్‌పేట్, జూలై 31 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌లో శిక్షణ నిచ్చేందుకు అర్హులైన విద్యార్థుల ఎంపికకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల పోటీ పరీక్షలు నిర్వహించింది. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్ లలో నిర్వహించిన పోటీ పరీక్షలకు నగర వ్యాప్తంగా దాదాపు 30 పాఠశాలల నుంచి 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, టాబ్‌లను బహుమతులుగా అందజేశారు. ఈ బహుమతులను అందుకున్న విద్యార్థులు త్వర లో కాగ్నిజెంట్ సంస్థ జూమ్ ద్వారా సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌పై నిర్వహించే ఆన్‌లైన్ క్లాస్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. అయితే ఈ పోటీ పరీక్షలకు సనత్‌నగర్ అశోక్‌కాలనీ ప్రభుత్వ పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు హాజరుకాగా వీరిలో మొదటి బహుమతిగా అక్షయ రూ.80వేలు ఖరీదు చేసే ల్యాప్‌టాప్‌ను అందుకోగా, లక్ష్మికళ రూ. 20 వేలు ఖరీదు చేసే టాబ్‌ను గెలుచుకుంది. బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన ఓ కార్యక్రమంలో కాగ్నిజెంట్ ప్రతినిధులు విద్యార్థులకు అందజేశారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

వ్యాసరచన పోటీలకు హాజరైన విద్యార్థులు

అమీర్‌పేట్, జూలై 31 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మోడల్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సనత్‌నగర్ శాఖ గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి. ఇందుకు సంబంధించిన వివరాలను పోటీల నిర్వాహకులు అసోసియేషన్ జేఎస్టీ శాయి వివరించారు. 8 నుండి 10వ తరగతి విద్యార్థులకు డ్రగ్స్ అబ్యూజ్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్, జనరల్ నాలెడ్జ్‌లలో నిర్వహించిన ఈ పోటీలు సనత్‌నగర్ గ్రంథాలయం ఆవరణలో నిర్వహించారు. సనత్‌నగర్ చుట్టు పక్కలున్న రైన్ బో, నీనా హైస్కూల్, జైభారతి, విద్యాంజలి, రౌండ్ టేబుల్ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను సనత్‌నగర్ గ్రంథ పాలకులు హరిబాబు, వయోధిక సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ రాజు, అనంతరెడ్డి, ప్రసాద్, రాజేందర్‌లు పర్యవేక్షించారు. ఈ పోటీల్లో విజేతలుగా ఎంపికైన వారికి త్వరలో నిర్వహించే ఓ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు జేఎస్టీ శాయి తెలిపారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that my client Sri Ankush, S/o. Sri Tanaji Pawar, R/o. Plot No. 59, SCB No. 3-11-026, Beares Lane, Sikhm Village, Manovikas Nagar, Secunderabad, intent to purchase of house bearing on Plot No. 18 (SCB No. 4-23-014), PTIN No. PT04F9223419), Admeasuring 208 Sq.yards, consisting Ground plus First Floor, Situated at Picket, Secunderabad Cantonment, Telangana from its owner Smt. LINGAMANENI AARTHI RANGA RAO,